క్లుప్తంగా

చెస్‌లో మండల ప్రథమ బహుమతి



బహుమతి అందిస్తున్న వేణుగోపాల్

పెంచికల్‌పేట్‌: సంఘమిత్ర సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెస్‌ పోటీల్లో సంజీవనగర్‌ ప్రాథమిక పాఠశాల విద్యార్థి సాయితేజ ప్రథమ బహుమతి రూ.2023, గొంట్లపేట్‌ ప్రాథమిక పాఠశాల విద్యార్థి బోయిరే వంశీకృష్ణ ద్వితీయ బహుమతిగా రూ.1001లు గెలుచుకున్నారు. శ్రీరామ సేవా సంఘం అధ్యక్షుడు ఘనపురం వేణుగోపాల్‌ వారికి ఈ నగదు బహుమతులు అందజేశారు. సంఘమిత్ర సేవా సంఘం అధ్యక్షుడు ఎనగందుల తిరుపతి, కాంప్లెక్స్‌ హెచ్‌ఎం భానుప్రకాశ్‌, సర్పంచులు కావ్య, చంద్రమౌళి, హెచ్‌ఎంలు ప్రియాంక, తేజస్విని పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న ఎంపీపీలు

కౌటాల: మండలంలోని బాలేపల్లి గ్రామానికి చెందిన టి.నీతేశ్‌కు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థికసాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన రూ.2.50 లక్షల చెక్కును గురువారం కౌటాల, చింతలమానెపల్లి ఎంపీపీలు విశ్వనాథ్‌, నానయ్య బాధితుడికి అందజేశారు.

ఆలయానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సంఘం నాయకులు

బెజ్జూర్‌: వసంతపంచమి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయానికి గురువారం భూమిపూజ చేశారు. బారెగూడెం సర్పంచ్‌ సంతోష్‌, ఆర్యవైశ్య సంఘం సభ్యులు రాచకొండ శ్రీవర్ధన్‌, మద్దర్ల వెంకన్న, పుల్లూరి సతీశ్‌, తంగడపల్లి మిర్యాల వెంకటరమణ, మహేష్‌, రేణిగుంట్ల పెంటయ్య, రాచకొండ నగేశ్‌, భోగ శంకరయ్య, మురళీ, నేరెళ్ల సత్తయ్య, అనిల్‌, రాజ్‌కుమార్‌, ప్రశాంత్‌, నిలేశ్‌ పాల్గొన్నారు.

అంబేద్కర్‌ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

ఆసిఫాబాద్‌రూరల్‌: మండలంలోని ఈదులవాడ గ్రామంలో గురువారం అంబేద్కర్‌ విగ్రహ ఏర్పాటుకు జెడ్పీ చైర్‌పర్సన్‌ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే సక్కు భూమిపూజ చేశారు. అంబేద్కర్‌ ఆశయాలను యువత కొనసాగించాలన్నారు. జెడ్పీటీసీ నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్‌, సర్పంచ్‌ భీమేష్‌, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న గ్రామస్తులు

దహెగాం: మండలంలోని దేవాజీగూడలో గురువారం నూతనంగా ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. బాచంపల్లి కమాలకర్‌ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. చందాలు వేసుకుని ఆలయం నిర్మించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సర్పంచ్‌ క్రిష్ణమూర్తి, నాయకులు లక్ష్మణ్‌, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో అక్షరాభ్యాసం

ఆసిఫాబాద్‌రూరల్‌: వసంతపంచమి సందర్భంగా జిల్లాకేంద్రంలోని సరస్వతి శిశుమందిర్‌ పాఠశాలలో చిన్నారులకు గురువారం అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల నుంచి వచ్చిన 30 మంది చిన్నారులకు అక్షర స్వీకారం చేయించారు. పాఠశాల కార్యదర్శి వేణుగోపాల్‌, తిరుపతి, రమాదేవి, హెచ్‌ఎం కటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా వసంతపంచమి

కాగజ్‌నగర్‌టౌన్‌: పట్టణంలోని ద్వారకానగర్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో నిర్వహించిన వసంతపంచమి పూజల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌ కొత్తపల్లి శ్రీనివాస్‌, అనిత దంపతులు పాల్గొన్నారు. గురువారం శ్రీ సరస్వతి పూజతో పాటు చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా డాక్టర్‌ దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం చిన్నారులకు అక్షరభ్యాసం చేయించి స్కూల్‌ బ్యాగులు పంపిణీ చేశారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు



ఆసిఫాబాద్‌అర్బన్‌: ఎల్‌ఐసీ కార్యాలయంలో..



ఆసిఫాబాద్‌అర్బన్‌: కోర్టు ఆవరణలో..



ఆసిఫాబాద్‌అర్బన్‌: డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో.



ఆసిఫాబాద్‌అర్బన్‌: మార్కెట్‌ కమిటీ కార్యాలయంలో

74వ గణతంత్ర వేడుకలను జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్‌ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీలు, రాజకీయ పార్టీలు, పోలీస్‌స్టేషన్ల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై జాతీయ జెండాలను ఎగురవేశారు. పాఠశాలల విద్యార్థులు గాంధీ, నేతాజీ సుభాష్‌ చంద్రబోస్‌ల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కాగజ్‌నగర్‌లో ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయంలో జెడ్పీవైస్‌ చైర్మన్‌ కోనేరు కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. - సాక్షి నెట్‌వర్క్‌



కాగజ్‌నగర్‌రూరల్‌: జెండా ఎగురవేస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్‌ కోనేరు కృష్ణారావు



సిర్పూర్‌(టి): జూనియర్‌ సివిల్‌కోర్టులో జెండా ఎగురవేస్తున్న మెజిస్ట్రేట్‌ రవికుమార్‌



గాంధీచౌక్‌లో..



మోతుగూడలో..



కెరమెరి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్‌



దహెగాం ఎంపీడీవో కార్యాలయంలో..



కాగజ్‌నగర్‌టౌన్‌: జెండావిష్కరిస్తున్న హరీశ్‌బాబు



బెజ్జూర్‌లో..



కాగజ్‌నగర్‌టౌన్‌: జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్‌ శ్రీనివాస్‌



రెబ్బెన: జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్‌ మల్లికార్జున్‌



పెంచికల్‌పేట్‌ ఎంపీడీవో కార్యాలయంలో..



చింతలమానెపల్లి: తహసీల్దార్‌ కార్యాలయంలో..



వాంకిడి: త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్‌ రహీముద్దీన్‌



కౌటాల: తహసీల్దార్‌ కార్యాలయంలో..



కాగజ్‌నగర్‌టౌన్‌: బీఎస్పీ కార్యాలయంలో..



రెబ్బెన: సర్కిల్‌ కార్యాలయంలో..



తిర్యాణి: ఎంపీడీవో కార్యాలయంలో



దహెగాం తహసీల్దార్‌ కార్యాలయంలో..

ఉత్తమ సేవలకు ప్రశంసలు







ప్రశంసపత్రం అందుకుంటున్న నరేందర్‌, దేవార వినోద్‌, నస్రుల్లాఖాన్‌

రెబ్బెన/కౌటాల: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన రెబ్బెన సీఐ అల్లం నరేందర్‌తోపాటు మానవ సేవే మాధవసేవ అన్న సిద్ధాంతంతో అతిచిన్న వయస్సులో సేవా కార్యక్రమాలు చేపడుతున్న దేవార వినోద్‌ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు దేవార వినోద్‌లు గురువారం జిల్లాకేంద్రంలోని గణతంత్ర్య వేడుకల్లో ప్రశంస పత్రాలు అందుకున్నారు. సీఐ నరేందర్‌కు ఎస్పీ సురేష్‌కుమార్‌, దేవార వినోద్‌కు కలెక్టర్‌ రాహుల్‌ రాజ్‌ ప్రశంసపత్రాలు అందజేశారు. కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్‌ చాహత్‌ బాజ్‌పాయ్‌లు కౌటాల ఎంపీడీవో నస్రుల్లాఖాన్‌కు ప్రశంసపత్రాన్ని అందించారు.

కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు



హోమంలో పాల్గొన్న దంపతులు

ఆసిఫాబాద్‌: జిల్లాకేంద్రంలోని బాలేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి పురస్కరించుకుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు గురువారం ఆలయంలో దత్తాత్రేయ మూలమంత్ర స్తోత్ర నవగ్రహ హోమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. వేద పండితులు చందావార్‌ రవిచంద్రశర్మ, శ్రావణ్‌శర్మ, శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అర్చకులు చందావార్‌ బాలేశ్వరశర్మ, డిల్లీ విజయ్‌కుమార్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

108లో ప్రసవం



పుట్టిన బిడ్డతో 108 సిబ్బంది

చింతలమానెపల్లి: మండలంలోని దిందా గ్రామానికి చెందిన గర్భిణి టేకుల సరిత 108లో ప్రసవించి మగబిడ్డకు జన్మనిచ్చింది. గురువారం ఉదయం ఆమెకు పురిటి నొప్పులు రావడంతో భర్త భీమన్న 108కు సమాచారం అందించారు. సిబ్బంది అక్కడికి చేరుకుని కౌటాల ఆసుపత్రికి తరలిస్తుండగా కేతిని సమీపంలో నొప్పులు అధికమయ్యాయి. 108లో పురుడు పోయగా మగబిడ్డ జన్మించింది. తల్లీబిడ్డను కౌటాల పీహెచ్‌సీకి తరలించినట్లు ఈఎంటీ విజయ్‌ తెలిపారు. పైలట్‌ సలీమ్‌ ఉన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్‌టౌన్‌: సిర్పూర్‌ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ శ్రీనివాస్‌ తెలిపారు. 132 కేవీ సబ్‌స్టేషన్‌ మరమ్మతు కారణంగా కరెంట్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో విద్యుత్‌ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని, ఆయా గ్రామాల్లో మూడు గంటల పాటు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

కౌటాల: మండలంలోని ఆయా గ్రామాలకు గురువారం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌ ఏఈ రవీందర్‌ తెలిపారు. ఈజ్‌గాంలోని 132కేవీ విద్యుత్‌ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు కరెంట్‌ సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్‌ వినియోగదారులు గమనించాలని కోరారు.

బంక్‌లో ఇంధనం నిల్‌

- పెట్రోల్‌బంక్‌ నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం
- నెలలో అనేకమార్లు నో స్టాక్‌ బోర్డులు
- ఇబ్బంది పడుతున్న వినియోగదారులు



వెలవెలబోతున్న పెట్రోల్‌ బంక్‌

కెరమెరి: పెట్రోల్‌ బంక్‌ ఏర్పాటైందని సంతోషపడ్డ మండల వాసులకు ఆదిలోనే హింసాపాదులా మారింది. అధికారుల నిర్లక్ష్యం వినియోగదారులకు శాపమైంది. బంక్‌లో తరచూ పెట్రోల్‌, డీజిల్‌ ఇంధనం లేక నో స్టాక్‌ బోర్డులు పెడుతున్నారు. దీంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. అయినా అధికారులు బంక్‌పై శ్రద్ధ చూపడం లేదు. దీని నిర్వహణపై నీలినీడలు అలుముకున్నాయి.

రోజు కలెక్షన్‌ రూ.3–4 లక్షలు

మండలంలోని సల్తాన్‌గూడలో 2019లో ఐటీడీఏ, జీసీసీ సంయుక్తంగా పెట్రోల్‌ పంపు ప్రారంభించాయి. రెండేళ్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచిన బంక్‌ కష్టాలు మొదలయ్యాయి. నెలలో కనీసం ఐదారు సార్లు డీజిల్‌, పెట్రోల్‌ స్టాక్‌ అయిపోవడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతిరోజు కలెక్షన్‌ రూ.3 నుంచి 4 లక్షల వరకు వస్తోంది. అయినా అధికారులు బంక్‌ నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోతున్నారు. శనివారం నుంచి గురువారం వరకు రెండు సార్లు డీజిల్‌, పెట్రోల్‌ స్టాక్‌ అయిపోయింది. మధ్యాహ్నం వరకు సరిపడా పెట్రోల్‌ ఉన్నా బుధవారమే డీజిల్‌ లేదు. రెండు రోజులు వరకు స్టాక్‌ వచ్చే అవకాశం లేదు. శనివారం మాత్రం బ్యాంకులకు సెలవులు ఉండడంతో మరో రెండు రోజులు పడే అవకాశం ఉంది. ఇక్కడ పెట్రోల్‌, డీజిల్‌ స్టాక్‌ అయిపోతే 30 కి.మీ దూరంలో ఆసిపాబాద్‌ లేదా 20 కి.మీ దూరంలో జైనూర్‌ వెళ్లాల్సిన పరిస్థితి. మరో వైపు ప్రభుత్వం నిర్వహిస్తున్న పంపు ఉండడంతో నాణ్యమైన ఇంధనం లభిస్తుందని, వినియోగదారులకు నమ్మకం. కాని స్టాక్‌ అయిపోయే వరకు ఇంధనం అయిపోతున్నట్లు నిర్వాహకులకు తెలియడంలేదా..? అంటూ వినియోగదారులు మండిపడుతున్నారు. మండలంలో మొత్తం 46 ట్రాక్టర్లు ఉండగా..78 ఆటోలు ఉన్నాయి. జీపులు 12. బైక్స్‌ 3490 ఉన్నాయి.



నో స్టాక్‌ అని అతికించిన బోర్డు

ఇబ్బంది లేకుండా చూస్తాం



ఆర్థిక ఇబ్బందుల వల్ల అనుకున్న స్థాయిలో పెట్రోల్‌, డీజిల్‌ తెప్పించలేక పోతున్నాం. ప్రతిసారి రూ.26 లక్షలు వెచ్చిస్తే వారానికి సరిపడే ఇంధనం వస్తుంది. కాని రూ.13 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నాం. రూ.30 లక్షలు టీడీఎస్‌(టాక్స్‌ డిడెక్షన్‌ సర్వీసెస్‌) రావల్సి ఉన్నాయి. అవి అందితే ఇబ్బంది ఉండదు. నేటి సాయంత్రం వరకు డీజిల్‌ వస్తుంది.

– పాపారావు, జీసీసీ మేనేజర్‌, ఆసిఫాబాద్‌

బెల్లంపల్లిలో రాజ్యాంగ రథయాత్ర



బెల్లంపల్లిలో నిర్వహిస్తున్న రథయాత్ర

బెల్లంపల్లి: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గురువారం బెల్లంపల్లిలో రాజ్యాంగ రథయాత్రను నిర్వహించారు. దళిత శక్తి ప్రోగ్రాం బెల్లంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ ఏరియా నుంచి ప్రారంభమైన రథయాత్ర పుర వీధులమీదుగా కాంటా(అంబేద్కర్‌) చౌరస్తా వరకు సాగింది. జే.రామస్వామి, శంకర్‌, చంద్రశేఖర్‌, సురేందర్‌, రాజం, నగేష్‌, సాగర్‌ పాల్గొన్నారు.

నేటి నుంచి క్రికెట్‌ పోటీలు

కౌటాల: ముత్తంపేటలో ఈనెల 27 నుంచి క్రికెట్‌ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రవితేజ, లోహిత్‌ గురువారం తెలిపారు. గ్రామ పంచాయతీ లెవల్‌ టోర్నమెంట్‌ నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల క్రీడాకారులు రూ.1100 చెల్లించి తమ జట్టు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు సెల్‌ నంబర్‌ 6302443427, 9014593071లలో సంప్రదించాలని సూచించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నస్పూర్‌: కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యుడు ప్రేంసాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ తెలిపారు. రాయల్‌గార్డెన్‌ వద్ద సింగరేణి విశ్రాంత కార్మికుల కాంగ్రెస్‌ కార్యాలయాన్ని గురువారం వారు ప్రారంభించారు. పలువురు బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్‌ జనక్‌ప్రసాద్‌, పట్టణ అధ్యక్షుడు బండారి సుధాకర్‌, కౌన్సిలర్లు బొద్దున సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.